

మర్రిగూడ : లెంకలపల్లిలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మర్రిగూడ, నవంబర్ 4 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్యగౌడ్ అన్నారు. మండలంలోని లెంకలపల్లిలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేనుకుంట్ల నరేందర్, నాయకులు ఏర్పుల అంజయ్య, ఏర్పుల మల్లయ్య, వెంకటేశ్వర్లు, గిరి, పాక కిరణ్, కృష్ణ, నర్సింహ, ప్రభాస్ పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని ఊకొండిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మేడి చంద్రస్వామి, గద్దం లింగస్వామి, శ్రవణ్ పాల్గొన్నారు.

చండూరు : రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు, కౌన్సిలర్ కోడి వెంకన్న అన్నారు. శనివారం 1వ వార్డులోని శివాలయంలో ముఖ్యకార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన యువజన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రాంగోపాల్, లతీఫ్ పాషా, మొగుదాల రవి, యూనస్, గణపతి, అజీమ్, చరణ్, శ్రీకాంత్, గణేశ్ పాల్గొన్నారు.



మునుగోడు : ఊకొండిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చండూరు : 1వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు వెంకన్న

# రోజుకో మాట.. పూటకో పార్టీ

- రాజగోపాల్ రెడ్డికి మతిభ్రమించింది
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు కొని తెచ్చుకున్నట్లే..
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

చౌటుప్పల్, నవంబర్ 4 : మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమిపాలైన తరువాత రాజగోపాల్ రెడ్డికి మతిభ్రమించిందని, రోజుకో మాట.. పూటకో పార్టీ మారుస్తూ మెంటల్ గోపాల్‌లా వ్యవహరిస్తున్నాడని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలో ఆకాశ్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన 100 మంది యువత బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి ఏ మాట చెప్పిన అర్థం పర్థం ఉండదని ఎద్దేవా చేశారు. గత ఉప ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పాడని గుర్తు చేశారు. కంఠంలో ప్రాణం ఉన్నత వరకు బీజేపీలోనే ఉంటానని చెప్పి.. నాలుగు రోజులకే పార్టీ మారాడని.. ఇదంతా చూస్తుంటే కేఏ పాల్‌కు.. ఆర్‌జే పాల్‌కు పెద్ద తేడా లేదన్నారు. చల్లమల్ల కృష్ణారెడ్డి సైతం కాంగ్రెస్‌లో ఉంటానని బీజేపీలోకి వచ్చాడని చెప్పారు. మునుగోడు గడ్డమీద పుట్టిన బిడ్డగా ఓట్లు అడిగే హక్కు తనకే ఉందని.. అభివృద్ధి చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. 18వేల కోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయి బీజేపీలో చేరాడని, ఇదంతా ప్రజలకు తెలుసని స్పష్టం చేశారు. ప్రజలు తనను మరోమారు ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో చింతల దామోదర్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక శశిధర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్ యాదవ్, కానుగు బాలరాజు, పాశం సంజయ్‌బాబు, ఊడుగు మల్లేశం గౌడ్, ఊదరి వెంకటేశ్ మహాజన్, గుండెబోయిన ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

మునుగోడు, నవంబర్ 4 : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లు మహమూద్ అలీ, షణ్ముఖాచారి, సంఘం సీఓ పాలకూరి సుఖేందర్‌గౌడ్, ఏపీఎం శ్రీదేవి, పీపీసీ ఇన్‌చార్జి దుబ్బ పురుషోత్తం పాల్గొన్నారు.

## నల్లగొండ ఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల అధికారులు



నల్లగొండ ఆర్వో కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంతోశ్‌కుమార్, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

రామగిరి, నవంబర్ 4: కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన వ్యయ పరిశీలకుడు సంతోష్‌కుమార్ శనివారం జిల్లా కేంద్రానికి వచ్చారు. ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కాగా సంతోశ్‌కుమార్ నల్లగొండ, నకిరేకల్ నియోజవర్గాలకు వ్యయ పరిశీలకుడిగా కేంద్ర ఎన్నికల ఆదేశాలతో వచ్చారు. ఆయన 8712180652 ఫోన్ నంబర్‌లో అందుబాటులో ఉంటారని అధికారులు వెల్లడించారు. అలాగే ఆయన కలెక్టర్‌తో కలిసి నల్లగొండ ఆర్‌డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ సీసీ కెమెరా, వెబ్‌కాస్టింగ్, ఎక్స్పెండిచర్, నామినేషన్ ప్ర క్రియ విధానం కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ రిటర్నింగ్ అధికారి ఎన్.రవి, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కే గౌడ్‌ల మద్దతు

- జైగౌడ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావుగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జైగౌడ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావుగౌడ్

భువనగిరి అర్బన్, నవంబర్ 4 : ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులను గౌడ కులస్తులు ఓటు వేసి గెలిపించాలని జైగౌడ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావుగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గౌడ్ కులస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు గౌడ కులస్తులను ఏనాడు గుర్తించలేదని, తెలంగాణ ప్రభుత్వం గుర్తించి మద్యం షాపులలో 5 శాతం రిజర్వేషన్, రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, తాటి పన్ను మాఫీ చేసిందన్నారు. గౌడ్ కులస్తులకు మరింత ఆదాయం కల్పించేందుకు నీరా ప్లాంట్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని గౌడ కులస్తులు బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నామని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గౌడ్ కులస్తులు అందరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, నవంబర్ 4 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు.

కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు తపాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ మలి విడుత ఎన్నికల ప్రచారం షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొననున్నారు. తర్వాత ఈ నెల 20న నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభలకు కేసీఆర్ హాజరుకానున్నారు. చివరగా ఈ నెల 21న సూర్యాపేటలో కేసీఆర్ పర్యటన జరుగనున్నది. సూర్యాపేటలో గత ఆగస్టు 20న జరిగిన ప్రగతి నివేదన సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్న విషయం తెలిసిందే. దాంతో ఉమ్మడి జిల్లాలో చివరగా సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పర్యటించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రచారాన్ని పూర్తి చేశారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోరుతూ భారీ బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. గత నెల 16న భువనగిరి, 26న మునుగోడు, 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరులో, 31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ బహిరంగ సభల్లో కేసీఆర్ ప్రసంగించారు. ఇప్పటివరకు జరిగిన అన్ని సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఊహించిన దాని కంటే భారీ సక్సెస్‌గా సభలు జరుగడం విశేషం. ఇక నామినేషన్ల అనంతరం జరుగనున్న మిగిలిన నాలుగు సభలకు కూడా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అధినేత సభలతో అన్నిచోట్లా పార్టీలో గెలుపుపై మరింత విశ్వాసంతోపాటు శ్రేణుల్లో సమరోత్సాహం నెలకొన్నది.

## రెండో రోజు 5 నామినేషన్లు

చండూరు, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మునుగోడు నియోజవర్గంలో రెండో రోజు శనివారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులుగా బెరే వెంకటేశ్, బొల్లేపల్లి నరేశ్, ఊదరి మల్లేశం, మెగావాత్ చందు, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కర్నాటి వెంకటయ్య గౌడ్ నామినేషన్లు వేసినట్లు అధికారులు తెలిపారు.

## రాములు మృతికి పలువురు నివాళి

మునుగోడు, నవంబర్ 4 : మండలంలోని రత్తిపల్లికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు, మాజీ సర్పంచ్ జనగాం రాములు ఇటీవల మృతి చెందగా.. శనివారం దశదిన కర్మ నిర్వహించారు. రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.